KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...


**నేటి మాట**

దేవునిపై నమ్మకం లేనివాడు కాదు, ఆత్మవిశ్వాసం లేనివాడే నా దృష్టిలో నాస్తికుడు



-స్వామి వివేకానంద


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 56 | గురువారం 12 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


## చిక్కుల్లో రాహుల్ గాంధీ..

### సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి సిద్ధమైన కేంద్రం

- రాహుల్ వ్యాఖ్యలపై దుమారం
- ప్రివిలేజ్ నోటీసుకు కేంద్రం సిద్ధం
- స్పీకర్‌కు వివరణ ఇవ్వాల్సిందే
- రాజకీయ వేడి పెరిగింది


2 లో

## మూసీ పునరుజ్జీవనానికి సర్కార్ తొలి అడుగు


- భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల
- మూసీ రివైవల్‌కు నోటిఫికేషన్
- 50 ఎకరాల భూసేకరణ తొలి విడత
- భూయజమానులకు నష్టపరిహారం భరోసా
- త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం



## ఎన్నికల విధులకు గైర్హాజరు

### 17 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు


- చండూరు మున్సిపాలిటీ ఘటన
- కలెక్టర్ కఠిన నిర్ణయం
- శిక్షణ తీసుకుని గైర్హాజరు
- డిసిప్లిన్‌పై దృష్టి



2 లో

## నేడు దేశవ్యాప్తంగా భారత్ బంద్

- కార్మిక-రైతు సంఘాల పిలుపు
- లేబర్ కోడ్స్‌పై నిరసన
- రవాణా, సేవలపై ప్రభావం
- డిమాండ్ల జాబితా పెద్దది
- అత్యవసర సేవలు కొనసాగింపు


2 లో

# ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయం

## 24 ఎజెండా అంశాలకు గ్రీన్ సిగ్నల్

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీ ముగిసింది. 24 ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అజెండా అంశాలన్నింటికీ ఆమోదం తెలిపారు. నంద్యాల జిల్లాలో నిర్మించనున్న 250 మెగా వాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం 1500 ఎకరాల భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీ కి కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఇందుకు ఆ సంస్థ ప్రతి సంవత్సరం రూ.31 వేలు చెల్లించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. అలాగే ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లిలో కంప్రెస్ట్ బయోగ్రాస్ ప్లాంట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకు 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయింపుననకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి పారుదల శాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా అనుమతులు ఇస్తూ కేబినెట్ నిర్ణయించింది.

భూముల బదిలీలపైనా..

ఇక భూముల బదిలీకి సంబంధించి చట్ల సవరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ సభ్యులు ఆమోదం తెలిపారు. విశాఖ జిల్లా గాజువాక రెవెన్యూ గ్రామంలో 1000 చదరపు గజాల వరకూ


2 లో

క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువను మరో ఆరు నెలలు పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వం భూముల్లోని నివాసాలను ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో నాలుగు నెలలు పెంచుతూ ఈ భేటీలో మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్ కోసం, తిరుపతిలోని ఏపీఎస్డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపారు.

## నాగుపాముగా మారిన యువతి

### పోలీసుల విచారణలో షాకింగ్ నిజాలు


2 లో

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఉత్తరప్రదేశ్ లో జరిగిన ఓ వింత ఘటన అందరినీ షాక్ కు గురి చేసింది. పోలీసుల విచారణలో వెల్లడైన నిజాలు చూసి జనం ముక్కున వేలేసుకున్నారు. ఔరాయ జిల్లా సింగనపూర్ గ్రామానికి చెందిన రీనా అనే ఒక యువతి నాగుపాముగా మారిందనే వార్త మొదట రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. పోలీసులు రంగంలోకి దిగి సేకరించిన ఆధారాల ప్రకారం.. రీనా గ్రామానికి చెందిన ఒక యువకుడిని ప్రేమించింది.ఇంట్లో వాళ్ళు తమ ప్రేమకు అంగీకరించని తెలిసి.. ఇంట్లోంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకుంది.

# ముగిసిన మున్సిపల్ పోలింగ్

## ఫలితాలపై ఉత్కంఠ




- ☑ రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తతలు.. పోలింగ్ చివర్లో ఘర్షణలు
- ☑ బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవిష్యత్
- ☑ ఈ నెల 13న ఓట్ల లెక్కింపు
- ☑ కరీంనగర్‌లో లాఠీచార్జి.. బీజేపీ శ్రేణుల్లో ఆగ్రహం
- ☑ రోడ్డుపై బైఠాయించిన బీజేపీ నేతలు
- ☑ దొంగ ఓట్ల వ్యవహారం.. పోలింగ్ కేంద్రంలో పట్టుబడ్డ యువకులు
- ☑ రీపోలింగ్ డిమాండ్.. ఆరోపణలు-ప్రతారోపణలు

మిగతా 2 లో

**న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్)**

తెలంగాణలో మున్సిపల్ పోలింగ్ ముంగిసింది. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ ఇవాళ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. 5 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. పోలింగ్ సరళి తొలుత ప్రశాంతంగా ప్రారంభమైనప్పటికీ పోలింగ్ ముగిసే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఉద్రిక్తతలు నమోదయ్యాయి.

## నలుగురు మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు


2 లో

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీలో నలుగురు మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు రావడం తీవ్ర కలకలం రేపింది. మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ లకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు అందడం మంత్రులు, నేతల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది.

## చిన్నారిని చితకబాదిన అంగన్వాడీ టీచర్


2 లో

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఓ చిన్నారిని అంగన్వాడీ టీచర్ చితకబాదిన ఘటన కలకలం రేపింది. టీచర్ దాడితో బాలుడి కుడి కన్నుకు బలమైన గాయం కాగా, కన్ను ఉబ్బి రక్తం గడ్డ కట్టినట్టు కనిపిస్తుంది. బాలుడి వీపు, చేతుల పై కూడా గాయాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## దగ్గుబాటి ఫ్యామిలీ కి నాంపల్లి కోర్ట్ లో నేడే అగ్ని పరీక్ష


- సంవత్సరాలు గా కోర్ట్ కి రాకుండా విచారణ కు సహకరించకుండా కాలయాపన చేస్తున్న దగ్గుబాటి ఫ్యామిలీ.
- దీనిపై కోర్టు దగ్గుబాటి ఫ్యామిలీ పై పలుమార్లు చీవాట్లు పెట్టిన కోర్ట్.
- పలుకుబడితో ఎంత కాలం విచారణకు గైర్హాజరు అవుతారని మండిపాటు.
- ఈ కేసులో చివరి అవకాశం గా నేడు కోర్టులో హాజరు కావాల్సింది గా ఆదేశాలు
- హాజరు కాకపోతే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసే అవకాశం.
- ఫోన్ ట్యాపింగ్ మరియు ఎమెల్యే ల కోనుగోలు మరియు డెక్కన్ కిచెన్ కూల్చివేత కు లోపాయికారి సంబంధాలు ఉన్నట్టు చెప్తున్న నందుకుమార్.
- ఈ విషయం పై పక్క ఆధారాలు ఉన్నట్టు చెప్తున్న నందుకుమార్
- సిట్ ఈ కేసులో దగ్గుబాటి హీరో వెంకటేష్,సురేష్ బాబు మరియు హీరో రానా లను విచారించి న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్న నందకుమార్.


2 లో

## జనగణమన కంటే ముందు వందేమాతరం తప్పనిసరి

### కేంద్రం కొత్త మార్గదర్శకాలు

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జాతీయ గేయం వందేమాతరం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, విద్యా సంస్థల్లో జాతీయ గీతం 'జనగణమన' కంటే ముందు జాతీయ గేయం 'వందేమాతరం' ను ఆలపించడాన్ని తప్పనిసరిగా చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే 1937లో కాంగ్రెస్ తొలగించిన నాలుగు చరణాలను సైతం కలిపి మొత్తం ఆరు చరణాలతో 3 నిమిషాల 10 సెకన్ల నిడివి కలిగిన వందేమాతరం గేయాన్ని ఆలపించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు ఇవాల్టి నుంచే అమల్లోకి తీసుకువచ్చింది. కేంద్రం నూతన మార్గదర్శకాల ప్రకారం పౌర పురస్కారాలు ప్రదానం చేసే కార్యక్రమాలు, రాష్ట్రపతి, గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్ హాజరయ్యే కార్యక్రమాలతో పాటు అన్ని అధికారిక కేంద్ర, రాష్ట్ర కార్యక్రమాలు, విద్యా సంస్థల్లో వందేమాతరం ఆలపించడం తప్పని సరి చేసింది. సినిమా హాల్స్ వంటి బహిరంగ ప్రదేశాల్లో కూడా దీనిని తప్పనిసరి చేసినప్పటికీ సినిమా హాల్స్ లో మాత్రం ఈ గేయం ఆలపిస్తున్న సమయంలో నిలబడటం నుంచి మినహాయింపు ఇచ్చింది.


2 లో

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## ఎన్నికల విధులకు గైర్హాజరు.. 17 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. అందులో భాగంగా చండూరు మున్సిపాలిటీకి కేటాయించిన 17 మంది అధికారులు ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో చండూరు మున్సిపల్ ఎన్నికల విధులకు గైర్హాజరైన 17 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

జి.ఏ. కుమార్ టి ఎస్ ఆర్ టి సి, ఎండి అశ్రాఫ్ జహా ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఎం.ఎ. ఫహీమ్ మైనార్టీ ఆఫీసర్, ఎం. శ్రీదేవి స్కూల్ అసిస్టెంట్, యాట మధుసూదన్ స్కూల్ అసిస్టెంట్ నకి రకల్, టి. గాయిత్రి కేజీబివి తిప్పర్తి, పి. ప్రజ్వల కేజీబివి కనగల్, నాసేమున్నిస్సా టీచర్ నల్లగొండ, జి . సంతోషికుమారి కేజీబివి కనగల్, జీడిమెట్ల స్వరాజ్యం టీచర్ మైలారం, బి లలిత హెడమాస్టర్ అక్కలయ్య గూడెం, బత్తుల భాస్కర్ ఎం పి పి ఎస్ మర్రిగూడ, ఎం లలిత కేజీబివి కనగల్, ఎస్ పద్మ టీచర్ చెర్వుగట్టు, ఈ. రమేష్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నల్లగొండ, కే కుశలయ్య ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నల్లగొండ, పి.ఏడుకొండలు జూనియర్ అసిస్టెంట్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నల్లగొండలో నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు.

## దగ్గుబాటి ఫ్యామిలీ కి నాంపల్లి కోర్ట్ లో నేడే అగ్ని పరీక్ష



గోపన్ పల్లి లోని రంగనాథ సొసైటీ లో గల వందలాది ప్లాట్లను జిఎచ్ఎంసి ముసుగులో అప్పటి ప్రభుత్వం లోని పెద్దల సహాయంతో అక్రమంగా ఎన్నో సంవత్సరాల నుండి ఉంటున్న పేద ప్రజల పై పోలీస్ లు మరియు తమ ప్రైవేట్ గూండాల సహాయంతో అక్రమంగా అక్కడి ప్లాట్లను ఆక్రమించారు. దీనిపై కూడా హై కోర్ట్ విచారణ జరిపి కూకట్ పల్లి కోర్ట్ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించింది, ఇలా ఎన్నో అక్రమ ఆస్తులని కబ్జా చేసిన దగ్గుబాటి కుటుంబం పై రంగనాథ సొసైటీ మెంబర్స్ హై కోర్టు ని ఆశ్రయించారు, దీని పై కూడా న్యాయం చేయాలని భాదితులు గవర్నమెంట్ పెద్దలను మరియు పోలీసులను , కోర్ట్ ను ఆశ్రయించారు. రాజకీయ పలుకుబడి మరియు అన్ని వ్యవస్థల ను నిర్వీర్యం చేస్తున్న దగ్గుబాటి ఫ్యామిలీ కి తొందర్లోనే శిక్ష పడాలని భాదితులు ఆశిస్తున్నారు.

## పాఠశాలలో దుండగుడి కాల్పులు.. 10 మంది మృతి

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తుపాకితో పాఠశాలలో దూరిన ఓ దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన కెనడాలోని బ్రిటిష్ కొలంబియా రాష్ట్రం, టంబ్లర్ రిడ్జ్ పట్టణంలో చోటు చేసుకుంది. సెకండరీ పాఠశాలలోకి చొరబడిన ఒక దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ దాడిలో నిందితుడితో కలిపి మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయారు. పాఠశాల లోపల ఆరుగురు మరణించగా, ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు చనిపోయారు. అలాగే పోలీసులు నుంచి తప్పించుకునే ప్రయత్నంలో పాఠశాల సమీపంలోని ఒక ఇంట్లో దూరిన నిందితుడు.. మరో ఇద్దరిని కాల్చి చంపినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

ఈ దారుణ ఘటనలో సుమారు 27 మంది గాయపడ్డ వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. దుండుగు హైక్వాలిటి గన్ ఉపయోగించడంతో బుల్లెట్ తగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ కాల్పులకు పాల్పడిన దుండగుడు.. తన గన్ లో బులెట్స్ అయిపోయే సమయంలో తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు గుర్తించారు. ఈ దాడి చేసిన వ్యక్తి ఒక మహిళా వేషధారణలో వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుస్తోంది. కాగా ఈ దారుణమైన ఘటనతో కెనడా దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి. సాధారణంగా కెనడాలో ఇలాంటి పాఠశాల కాల్పుల ఘటనలు చాలా అరుదుగా జరుగుతుంటాయి. దీంతో ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది. కాల్పుల వార్త తెలియగానే అధికారులు చుట్టుపక్కల ఉన్న విద్యాసంస్థలను లాక్-డౌన్ చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం అక్కడ ఎలాంటి ప్రమాదం లేదని, పోలీసులు ఈ దాడికి గల కారణాలపై లోతైన విచారణ జరుపుతున్నారని అధికారులు ప్రకటించారు.

## నేడు దేశవ్యాప్తంగా భారత్ బంద్

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నేడు దేశవ్యాప్తంగా భారత్ బంద్(సార్వత్రిక సమ్మె) జరగనుంది. ప్రధానంగా సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు అయిన CITU, AITUC, INTUC, HMS వంటి సంస్థలు మరియు రైతు సంఘాలు SKM, AIKS, BKU తదితరులు ఈ బంద్ కు పిలుపునిచ్చాయి. సుమారు 30 కోట్ల మంది ఈ బంద్‌లో పాల్గొనవచ్చని అంచనా వేస్తున్నారు. కార్మికులు, రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలనే ఉద్దేశంతో ఈ ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ బంద్‌కు ముఖ్య కారణాల్లో ఒకటి.. కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్. ఈ కొత్త లేబర్ చట్టాలు కార్మికుల హక్కులను తొలగిస్తున్నాయని, ఉద్యోగ భద్రత తగ్గుతుందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. అలాగే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల భారతీయ రైతులకు నష్టం కలుగుతుందని, ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌పై ప్రభావం పడుతుందని రైతు సంఘాలు చెబుతున్నాయి. అదనంగా MSPకు చట్టబద్ధ హామీ, ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ బిల్ ఉపసంహరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకత, వేతనాల పెంపు వంటి డిమాండ్లు కూడా ఉన్నాయి. బంద్ కారణంగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సేవలైన రోడ్డు, రైలు రవాణా సర్వీసులు కొన్ని ప్రాంతాల్లో నిలిచిపోవచ్చు. ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ సెక్టర్ బ్యాంకులు, కొన్ని మార్కెట్లు మూసివేయబడే అవకాశం ఉంది. స్కూళ్లు, కాలేజీలు అధికారికంగా సెలవు ప్రకటించకపోయినా.. బస్సులు నిలిచిపోతే అవి కూడా తెరుచుకోకపోవచ్చు. ఆసుపత్రులు, అంబులెన్స్, ఫైర్ సర్వీసులు వంటి అత్యవసర సేవలు కొనసాగుతాయి. ప్రైవేట్ ఆఫీసులు, ఐటీ కంపెనీలు సాధారణంగానే పని చేసే అవకాశం ఉంది.

## అంబటిపై మరో పీటీ వారెంట్.. కోర్టులో హాజరుపర్చాలని జడ్జి ఆదేశం



న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మాజీ మంత్రి అంబటి రాంబాబు పై పోలీసులు కోర్టులో మరో పీటీ వారెంట్ దాఖలు చేశారు. 2023లో సత్తెనపల్లిలో సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీ డ్రా నిర్వహించారని, ఆ సందర్భంలో కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని పోలీసులకు జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో ఆయనపై తాజాగా కోర్టులో పీటీ వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారించిన జడ్జి అంబటి రాంబాబును ధర్మాసనం ఎదుట హాజరుపర్చాలని ఆదేశాలు జారీ చేశారు.

కాగా మాజీ మంత్రి అంబటి రాంబాబును వరుస కేసులు వెంటాడుతున్నాయి. ఇప్పటికే రెండు కేసుల్లో అరెస్ట్ అయిన ఆయనకు బెయిల్ మంజూరు అయింది. సీఎం దూషించిన కేసులో బెయిల్ పై విడుదల అయ్యారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కేసులో బెయిల్ మంజూరు అయింది. ఈ మేరకు ఆయన జైలు నుంచి విడుదల కావాల్సి ఉంది. ఈ సమయంలో మరో కేసు వెలుగులోకి వచ్చింది. తమ ఎదుట హాజరుపర్చాలని కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో అంబటి విడుదల కాకుండానే మళ్లీ జైలుకు వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో వైసీపీ శ్రేణులు, అంబటి అనుచరుల్లో టెన్షన్ నెలకొంది.

## నలుగురు మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీలో నలుగురు మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు రావడం తీవ్ర కలకలం రేపింది. మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ లకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు అందడం మంత్రులు, నేతల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. అసెంబ్లీ లాబీలో ఈ వ్యవహారంపై విస్తృతంగా చర్చ జరిగింది. తనకు బెదిరింపు లేఖలు రాయడంపై మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. తాను మంత్రిగా పర్యవేక్షిస్తున్నది చాలా చిన్న శాఖ అని, బెదిరింపు లేఖతో తన కుటుంబ సభ్యులు ఆందోళన చెందారన్నారు. తాను వ్యక్తిగతంగా, శాఖాపరంగా ఏ తప్పుచేయలేదని, అలాంటపుడు మావోయిస్టులకు లేఖ రాయాల్సిన పనేముందన్నారు. ఇది ఎవరో మావోయిస్టుల పేరుతో కావాలనే లేఖలు రాసినట్లుగా అనుమానం కలుగుతోందన్నారు. లేఖలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ప్రస్తుతం విచారణ జరుగుతుందని తెలిపారు. దీనివెనుక ఉన్నదెవరైనా చట్టం కఠినంగా శిక్షిస్తుందని పేర్కొన్నారు.

## జనగణమన కంటే ముందు వందేమాతరం తప్పనిసరి.. కేంద్రం కొత్త మార్గదర్శకాలు

మొదటి పేజీ తరువాయి



పాటించని వారికి మూడేళ్లు జైలు శిక్ష: వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నూతన మార్గదర్శకాలను కేంద్రం తీసుకువచ్చింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం దేశ గౌరవానికి చిహ్నాలైన జాతీయ గీతం, జాతీయ గేయం ఆలాపన జరుగుతున్నప్పుడు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగించినా లేదా అగౌరవపరిచినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇటువంటి చర్యలకు పాల్పడే వారికి చట్టప్రకారం గరిష్టంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నట్లు కొత్త మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

ఆరు చరణాలపై వివాదాం: కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150 వార్సికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల వందేమాతరంపై జాతీయ స్థాయిలో రాజకీయ వివాదం నడుస్తోంది. 1875లో బంకించంద్ర చటర్జీ వందేమాతరాన్ని ఆరు చరణాల్లో రచిస్తే స్వాతంత్ర పోరాట సమయంలో ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు నాలుగు చరణాలను తొలగించిన కాంగ్రెస్, రెండు చరణాలను స్వీకరించిందని బీజేపీ వాదిస్తోంది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం రెండు చరణాలతోనే 'వందేమాతరం'ను జాతీయ గేయంగా ప్రకటించారని అధికార పక్షం ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల వందేమాతరంపై పార్లమెంట్ లో జరిగిన చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య బిగ్ ఫైట్ సైతం నడిచింది. ఈ క్రమంలో కేంద్రం మాత్రం 1937లో తొలగించిన నాలుగు చరణాలతో కలిపి మొత్తం ఆరు చరణాలను తప్పనిసరిగా పాడాల్సిందేనని గైడ్ లైన్స్ విడుదల చేసింది.

## ముగిసిన మున్సిపల్ పోలింగ్.. ఫలితాలపై ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి

ప్రధాన పార్టీల మధ్య వాగ్వాదాలు, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పలు చోట్ల రాజకీయ పార్టీ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడైనా అదుపుతప్పే పరిస్థితులు ఉంటే వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితులను అదుపులోకి తీసుకురావడంతో పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగిపోయింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లు ఈ నెల 13న లెక్కించనున్నారు.

బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవిష్యత్:

మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో తమ జెండా ఎగరేసేందుకు ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ప్రచార పర్వాన్ని సాగించాయి. ప్రత్యర్థులపై మాటల తూటాలు వదులుతు రాజకీయాన్ని రక్తికట్టించాయి. వాదనలు, సవాళ్లతో మొదలైన ప్రచార విలువలకు తిలోదకాలు దిద్దుతూ తిట్లపురాణాల వరకు చేరుకుంది. పార్టీల వ్యూహాలు, హామీలు, ప్రచార సరళిని అంతా గమనించిన ఓటర్లు పార్టీల భవిష్యత్ ను, అభ్యర్థుల అదృష్టాన్ని ఓటు రూపంలో బ్యాలెట్ బాక్కుల్లో నిక్షిప్తం చేశారు. ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో ఎల్లుండి తేలనుంది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2582 వార్డులకు గాను 12 వార్డులు ఏకగ్రీవం కాగా ఒక చోట వాయిదా పడింది. దీంతో ఇవాళ 2569 వార్డులకు పోలింగ్ నిర్వహించారు. ఇక 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించిన 414 వార్డుల్లో 2 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 412 వార్డులకు పోలింగ్ నిర్వహించారు.

కరీంనగర్ లో పోలీసుల లాఠీచార్జి:

కరీంనగర్ లోని 58వ డివిజన్ లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ ఘటనలో పలువురు బీజేపీ కార్యకర్తలకు గాయాలు కాగా, ఆరుగురు కార్యకర్తల చేతులు విరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ కు సైతం గాయాలైనట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నేతలు దొంగ ఓట్లు వేయిస్తున్నారని తాము చెబుతున్న తమపైనే పోలీసులు విచక్షణరహితంగా దాడిచేశారని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీజేపీ శ్రేణులు జిల్లా పరిషత్ ముందు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఘటన స్థలానికి అదనపు పోలీసు బలగాలు చేరుకున్నాయి.

దొంగఓట్లు వేస్తూ బక్..

మరోవైపు కరీంనగర్ లోని 34వ డివిజన్‌లో దొంగ ఓట్లు వేస్తున్న వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. హుస్సేనీపుర ప్రాంతంలోని సూఫా కాన్వెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థికి సంబంధించిన యువకులు దొంగ ఓట్లు వేస్తూ పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్న పోలీసులు, వారిని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎంఐఎం పార్టీ అభ్యర్థి మహమ్మద్ ఖాజా మజారుద్దీన్ తీవ్రంగా స్పందించారు. తనను ఓడించాలనే కుట్రతో ఇండిపెండెంట్ అభ్యర్థి సమీనా పర్వీన్ తరఫున దొంగ ఓట్లు వేయించారని ఆరోపించారు. ఈ బూత్‌లో జరిగిన అక్రమాల నేపథ్యంలో రీపోలింగ్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల వెనుక మాజీ యూత్ కాంగ్రెస్ నాయకుడు శానవాజ్, బొమ్మకల్ మాజీ ఉపసర్పంచ్ జమ్మూ ఇష్తియాక్ పాత్ర ఉందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టుబడ్డ యువకుల పేర్లు ఎండి మొహీబుద్దీన్, ఎండి నజీబుద్దిన్‌గా పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకరు ఖాన్‌పురా, మరొకరు సలఫీ నగర్‌కు చెందినవారిగా సమాచారం.

## చిన్నారిని చితకబాదిన అంగన్వాడీ టీచర్



న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఓ చిన్నారిని అంగన్వాడీ టీచర్ చితకబాదిన ఘటన కలకలం రేపింది. టీచర్ దాడితో బాలుడి కుడి కన్నుకు బలమైన గాయం కాగా, కన్ను ఉబ్బి రక్తం గడ్డ కట్టినట్టు కనిపిస్తుంది. బాలుడి వీపు, చేతుల పై కూడా గాయాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకెళితే వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొప్పెల్లి విద్వాంష్ అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్నాడు. అక్కడి టీచర్ సల్వోజు రాణి తన కుమారుడిని తీవ్రంగా కొట్టి గాయపరిచిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అంగన్వాడీ కేంద్రానికి కేవలం ముగ్గురు పిల్లలే హాజరైనట్లు సమాచారం. టీచర్ దాడితో చిన్నారి కుడి కన్ను కమిలిపోయి నల్లగా మారిందని తండ్రి విజయ్ తెలిపారు. ఈ ఘటన పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు.

## చిక్కుల్లో రాహుల్ గాంధీ.. సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి సిద్ధమైన కేంద్రం

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. బుధవారం సభలో భారత్-యూఎస్ ట్రేడ్ డీల్ పై మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకున్న కేంద్రం ఆయనపై సభాహక్కుల ఉల్లంఘన తీర్మానాని సిద్ధమైనట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ప్రధాని మోడీ, మంత్రి హర్దీప్ సింగ్ పై రాహుల్ నిరాధారమైన ఆరోపణలు చేశారని కిరణ్ రిజిజు మండిపడ్డారు. తన వ్యాఖ్యలపై బుధవారం సాయంత్రం 5 గంటలలోపు స్పీకర్ కార్యాలయంలో వివరణ ఇవ్వాలని కేంద్రం కోరబోతున్నట్లు తెలిసింది. కిరణఅ రిజిజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు లోక్‌సభను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. లోక్‌సభ, రాజ్యసభల్లో పని తీరుకు సంబంధించి స్పష్టమైన నియమాలు ఉన్నాయని ఎవరైనా ఒక సభ్యుడు మరొక సభ్యుడిపై తీవ్రమైన ఆరోపణలు చేయాలనుకుంటే ముందుగా నోటీసు ఇవ్వాలి, అలాగే ఆరోపణలకు ఆధారాలు చూపాలన్నారు. కానీ రాహుల్ గాంధీ అవేవి పాటించలేదన్నారు.కాగా ఒక వేళ కేంద్రం రాహుల్ గాంధీకి ప్రివిలేజ్ నోటీసు ఇస్తే ఈ పరిణామం ఎక్కడివరకు వెళ్తుందో చూడాలి. గత టర్మ్ లోనూ రాహుల్ గాంధీపై ఎంపీగా అనర్హత వేటు పడింది.

## నాగుపాముగా మారిన యువతి.. పోలీసుల విచారణలో షాకింగ్ నిజాలు

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఉత్తరప్రదేశ్ లో జరిగిన ఓ వింత ఘటన అందరినీ షాక్ కు గురి చేసింది. పోలీసుల విచారణలో వెల్లడైన నిజాలు చూసి జనం ముక్కున వేలేసుకున్నారు. ఔరాయ జిల్లా సింగనపూర్ గ్రామానికి చెందిన రీనా అనే ఒక యువతి నాగుపాముగా మారిందనే వార్త మొదట రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. పోలీసులు రంగంలోకి దిగి సేకరించిన ఆధారాల ప్రకారం.. రీనా గ్రామానికి చెందిన ఒక యువకుడిని ప్రేమించింది. ఇంట్లో వాళ్ళు తమ ప్రేమకు అంగీకరించని తెలిసి.. ఇంట్లోంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకుంది. అయితే ఎవరికీ అనుమానం రాకుండా చాలా తెలివిగా ఒక కథ తయారు చేసింది. రెండు నెలలుగా తనకు కలలో నాగదేవతలు కనిపిస్తున్నాయని, తనను నాగలోకానికి రమ్మని పిలుస్తున్నారని ఇంట్లో వాళ్లకు చెబుతూ వచ్చింది.

తాను సాధారణ మనిషి కాదని, దేవత అవతారమని నమ్మించేలా నెమ్మదిగా వారి మనసుల్లో అనుమానం లేకుండా చేసింది. సమీపంలోని నాగదేవత ఆలయానికి వెళ్లి అక్కడి నుంచి ఒక నాగదేవత విగ్రహం కూడా తీసుకువచ్చి ఇంట్లో పూజలు చేయడం ప్రారంభించింది. దీంతో తల్లిదండ్రులు ఆమె మాటలను కొంతవరకు నిజమే అనుకున్నారు. ఈ క్రమంలో ఒక రోజు పాములు పట్టే వారితో మాట్లాడి ఐదు అడుగుల నాగుపాము కుబుసం తెచ్చుకుంది. ఆ రాత్రి తన గదిలో బెడ్ మీద ఆ కుబుసం పెట్టింది. అలాగే గాజులు, కుంకుమ వంటి వస్తువులు కూడా అక్కడే ఉంచింది. ఇలా చేసి తాను మానవ రూపాన్ని వదిలి నాగదేవతగా పైలోకానికి వెళ్లిపోయానని తల్లిదండ్రులు నమ్మేలా సీన్ క్రియేట్ చేసింది.

ఇక రాత్రికి రాత్రే తన ప్రియుడితో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఉదయం లేచిన తల్లిదండ్రులు ఆ దృశ్యం చూసి మొదట నిజంగానే ఏదో జరిగిందని నమ్మారు. ఇరుగుపొరుగు సహాయంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా.. విచారణ తర్వాత ఇదంతా ఆ యువతి వేసిన నాటకమని బయటపడింది. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ద్వారా ఆమె ఎక్కడ ఉందో తెలుసుకుని, ఆమెను వెతకడం ప్రారంభించారు. ప్రేమ కోసం ఆమె చేసిన ఈ సినిమా స్టైల్ ప్లాన్ చూసి గ్రామస్తులే కాదు.. నెటిజన్స్ కూడా ఆశ్చర్యపోతున్నారు.

## ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయం.. 24 ఎజెండా అంశాలకు గ్రీన్ సిగ్నల్

న్యూస్ డెస్క్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీ ముగిసింది. 24 ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అజెండా అంశాలన్నింటికీ ఆమోదం తెలిపారు. నంద్యాల జిల్లాలో నిర్మించనున్న 250 మెగా వాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం 1500 ఎకరాల భూమిని ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ కి కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఇందుకు ఆ సంస్థ ప్రతి సంవత్సరం రూ.31 వేలు చెల్లించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. అలాగే ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లిలో కంప్రెస్ట్ బయోగ్రాస్ ప్లాంట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకు 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయింపుననకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి పారుద శాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా అనుమతులు ఇస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఇక భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ సభ్యులు ఆమోదం తెలిపారు. విశాఖ జిల్లా గాజువాక రెవెన్యూ గ్రామంలో 1000 చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువను మరో ఆరు నెలలు పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వం భూముల్లోని నివాసాలను ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో నాలుగు నెలలు పెంచుతూ ఈ భేటీలో మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్ కోసం, తిరుపతిలోని ఏపీఎస్డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపారు. అటు కృష్ణా జిల్లా కీసరలో సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మానికి కోసం ఉపయోగించేందుకు ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## మూసీ పునరుజ్జీవనానికి సర్కార్ తొలి అడుగు.. భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల



న్యూస్ డెస్క్ , 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవానికి తొలి అడుగు పడింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నది పరివాహక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. అందుకు సంబంధించి బుధవారం తెలంగాణ ప్రభుత్వం తాజాగా నోటిఫికేషన్‌ను కూడా జారీ చేసింది.

తొలి విడతగా 50 ఎకరాల సేకరణ..

ఈ ప్రాజెక్టులో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని గోల్కొండ, గండిపేట మండలాల పరిధిలో సుమారు 50 ఎకరాలకు పైగా భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను అధికారులు ఇప్పటికే ప్రకటించారు. భూములను కోల్పోతున్న యజమానులకు ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా భూ యజమానులకు తగిన నష్టపరిహారం చెల్లించనున్నట్లుగా స్పష్టం చేసింది. అయితే, ఈ భూసేకరణపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా సమర్పించాలని నోటిఫికేషన్‌లో సూచించారు. మొత్తం మూడు జిల్లా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి పరిధిలో ఈ అభివృద్ధి పనులు జరగనున్నాయి. మొత్తం 14 మండలాలు, 46 గ్రామాల పరిధిలో 55 కి. మీటర్ల మేర దశలవారీగా పనులు చేపట్టనున్నారు. మూసీ నది శుద్ధీకరణతో పాటు, ఇరువైపులా పర్యాటక కేంద్రాలు, ఉద్యానవనాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. భూసేకరణ ప్రక్రియ వేగవంతం కావడంతో త్వరలోనే క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## ఘనంగా లంబాడీ తండా గ్రామ అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన కార్యక్రమం

### హాజరైన గ్రామ నూతన గ్రామ సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్ , ఉప సర్పంచ్ జీళ్ళ రజీత ప్రశాంత్





బెల్లంపల్లి ఫిబ్రవరి 11 (క్రాంతి న్యూస్ ) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని లంబాడీ తండా గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ నూతన సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్ , ఉప సర్పంచ్ జీళ్ళ రజీత ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్ , ఉప సర్పంచ్ జీళ్ళ రజీత ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన కార్యక్రమం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ఫథకం కింద ఆరు నెలలు నిండిన చిన్నారులకు మొదటి మ్యూగా ధాన్యాలు ప్రవేశపెట్టేందుకు తల్లులు, గర్భిణీలకు పోషకాహారం, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే ఈ కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. చిన్నారుల్లో ప్రయోజనాలు అపోషణ తగ్గించడం, తల్లుల్లో ఆరోగ్య అవగాహన పెంచడం లక్ష్యం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నూతన గ్రామ సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్ , ఉప సర్పంచ్ జీళ్ళ రజీత ప్రశాంత్ ని అంగన్వాడీ టీచర్లు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు బందారపు లక్ష్మణ్ అంగన్వాడి కేంద్రానికి ఎలక్ట్రిక్ ఫ్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాంటెంకీ శిరీష, కార్యక్రమ నిర్వహకురాలు అంగన్వాడీ టీచర్ అంజలి, గ్రామ పెద్దలు కనవేనీ రాజేశం, స్వయం సహాయక మహిళా సంఘాల మండల అధ్యక్షులు కుచ్చుల లావణ్య , సీఎ మంజుల, అంగన్వాడీ సహాయకురాలు లక్ష్మి, గర్భిణీ స్త్రీలు, తల్లులు, గ్రామస్తులు కోట రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




క్రాంతి న్యూస్: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వార్డ్ నెంబర్ 6, పోలింగ్ స్టేషన్ 15 ద్వారా కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్.. ప్రజలు తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు స్వాధీనం చేసుకొని తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది శాంతి భద్రతకు విగాథం కలగకుండా ప్రశాంతంగా ఎన్నికలు పాల్గొనాలని ప్రజలకు సూచించారు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




సూర్యాపేట, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం స్థానిక కృష్ణానగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన వార్డు నంబర్ 14, పోలింగ్ స్టేషన్ నంబర్ 49 వద్ద ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు, అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో, భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన




మహబూబాబాద్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 1 ప్రోగ్రాం అధికారి డా.డి.రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరవ రోజు కంబాలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది మరియు పాఠశాల విద్యార్థులకు క్లీన్ అండ్ గ్రీన్, ప్లాస్టిక్ వస్తువులను వాడకూడదని, ఉన్నత విద్య పై అవగాహన కల్పించడం జరిగింది. సాయంత్రం కార్యక్రమంలో భాగంగా జన విజ్ఞాన వేదిక బృందం వాళ్ళు మూఢనమ్మకాలపై గ్రామస్తులకు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. లక్ష్మణ్ నాయక్, టి మంగపతి రావు, జన విజ్ఞాన వేదిక, గౌరవ అధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్, డిస్టిక్ జనరల్ సెక్రెటరీ, డాక్టర్ కే శ్రీనివాస్, అధ్యక్షులు, డాక్టర్ ఎల్ దయానంద్, జే వి వి, కల్చరల్ కన్వీనర్, తెలంగాణ స్టేట్, పి. జైపాల్ రెడ్డి, పీజేఆర్ కనెక్ట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ –2 ప్రోగ్రాం ఆఫీసర్ ఏ. అన్నపూర్ణ, డాక్టర్ ఉపేందర్, అధ్యాపకులు మరియు వలంటీర్స్ పాల్గొన్నారు.

## పట్టుదలకు దక్కిన ఫలితం

### సీ.ఏం.ఏ కోర్సులో ఘనవిజయం సాధించిన అఖిల నాగరమ్మ



ఖమ్మం, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం నగరానికి చెందిన అర్వపల్లి అఖిల నాగరమ్మ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్‌లో సీ.ఎం.ఏ (కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్) కోర్సును విజయవంతంగా పూర్తిచేసి, ఉత్తీర్ణతతో ఘన విజయం సాధించారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణతో కూడిన చదువు, ఆమెను ఈ ఉన్నత విజయానికి చేర్చిందని, పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. అఖిల నాగరమ్మ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖమ్మం పట్టణం మామిళ్ళగూడెంలోని మాంటిస్సోరి హైస్కూల్ లో విద్యనభ్యసించి, పదవతరగతిలో 9.5 జి.పి.ఎ తో ఉత్తిర్ణత సాధించింది. ఖమ్మం సాహితి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, కాలేజ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటుకుంది. ఆమె తల్లిదండ్రులు అర్వపల్లి నగేష్, శ్రీలక్ష్మి స్థానికంగా చిన్న కిరాణావ్యాపారం నిర్వహిస్తూ, కుమార్తె యొక్క ఉన్నత చదువులకు సంపూర్ణ సహకారం అందించారు. చెల్లెలు యువ నాగశ్రీ ఇంజనీరింగ్ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్థానికులు, ఆమె చిన్ననాటి స్నేహితురాళ్లు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

## మనిషి చివరి ప్రయాణం గౌరవంగా సాగాలి అదే నిజమైన మానవత్వం



గీసుకొండ, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): శాయంపేట (హ) గ్రామంలో దాత సముద్రాల యాకస్వామి (స్టేషన్) ఆర్థిక సహకారంతో గ్రామ స్వర్గరథాన్ని మరమ్మతులు చేపించి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే స్వర్గరథం మరమ్మతులకు ముందుకొచ్చిన యాకస్వామి సేవా భావం ప్రశంసనీయం. గ్రామ సమాజానికి అండగా నిలిచే ఇలాంటి దాతలు ఉండటం గ్రామానికి గర్వకారణం అని గ్రామస్తులు కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ఇలాగే అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

## విజయమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖిల్ల ఘణపురం మండల కేంద్రానికి చెందిన తన పెదనాన్న కుమారుడు భాస్కర్ రెడ్డి సతీమణి విజయమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి విజయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తనకున్న ఇద్దరు కొడుకులు తల్లి లేని పిల్లలుగా అయిపోయారని ఆవేదన వ్యక్తం చేసిన భాస్కర్ రెడ్డిని ఓదారుస్తూ తన కుటుంబానికి ఎల్లవేళలా తను అండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో గంజాయి రమేష్ నాయకుడు లక్ష్మారెడ్డి ఆగారం ప్రకాష్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



ధర్మసాగర్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): హనుమకొండజిల్లా ధర్మసాగర్ మండలం గ్రామపంచాయతీ ఆవరణలో హనుమకొండజిల్లా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం(వేలేరు) వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో,ఆర్థికఅక్షరాస్యత కేంద్రంనుండి సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పత్తిపాక.దివ్య,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కుర్మారావు.కొండల్, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్,గ్రామ సర్పంచ్ మాచర్ల.జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆధునికసమాజంలో మనుగడ సాగించాలంటే సమాచారంతో కూడిన నిర్ణయాలను తీసుకొని వాటిని అవలంబించడంలో సరైన ఆర్థికనిర్వహణ కొరకై,నిర్ణయాలను తీసుకోవడంలో ఆర్థికలావాదేవీల పట్ల,ఖాతాదారుల వ్యక్తిగతబీమా, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల పథకాల లబ్ధిని,లబ్ధిదారులు ఖాతాల ద్వారా పొందుటకై కేవైసీ,తప్పనిసరి అని ఆన్లైన్ ట్రాన్సక్షన్లో అవాంతరాల గూర్చి,బ్యాంకుద్వారా వివిధ యోజనల గూర్చి అనేక అంశాలను,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా సూచనలను పొందవచ్చు అని ఎల్లప్పుడూ సేవలు అందుబాటులో ఉంటాయని "వేలేరు,మండల కేంద్రంలో కార్యాలయం కూడా ఉందని, ఈసందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల.జ్యోతి తో పాటు ఉప సర్పంచ్ కొశీతల.కొమరమ్మ, ధర్మసాగర్ గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు,పోలీస్ సిబ్బంది,ఆర్థిక అక్షరాస్యత వేలేర్ కేంద్రం నుండి సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పత్తిపాక.దివ్య, పత్తిపాక.ప్రదీప్,ధర్మసాగర్ ఎస్బిఐ శాఖ మేనేజర్ కుర్మారావు.కొండల్ గ్రామస్తులుతదితరులు,పాల్గొన్నారు.

## ఘనంగా పల్లవి కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం

### విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి డైరెక్టర్ క్రాంతి కుమార్




పటాన్ చెరు, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పల్లవి కిడ్జ్ పాఠశాల డైరెక్టర్ క్రాంతి కుమార్ ఉప్పల కోరారు. అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని నర్రగూడెం లోని పల్లవి కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నర్రగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ ఈ యొక్క వార్షికోత్సవం విద్యార్థులకు చిరస్మనీయంగా గుర్తుంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని మీయొక్క తల్లిదండ్రులకు పాఠశాలకు సమాజానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ త్రివేణి ఉప్పల పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సూర్యాపేట, హుజూర్నగర్, కోదాడ, తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగు తున్నట్లు, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో,జడ్పి ఉన్నత పాఠశాల, ఆనంద్ విద్యా మందిర్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తేజ్ హై స్కూల్, చుక్కారామయ్య హై స్కూల్, కుడకుడలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ, సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించి వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా.నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎన్నికల సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుట్టలో పడ్డారా.. అంతే సంగతులు! క్షణాల్లో బురిడీ కొట్టించి ఉడాయింపు.!



ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మోసపోయేవాడు ఉంటే.. మన దేశంలో మోసం చేసే వాడికి కొదవే లేదు. డబ్బు మీద అత్యాశ ఉంటే చాలు.. అలాంటి వాళ్లను టార్గెట్ చేస్తున్నారు కేటుగాళ్లు. వారి డబ్బు యావను దృష్టిలో పెట్టుకుని పలు రకాలుగా మోసం చేస్తున్నారు. వారిని అమాయకులను చేసి.. అందిన కాడికి దోచేస్తున్నారు. డబ్బు ఇస్తే.. ఖాతాకు నగదు బదిలీ ద్వారా రెట్టింపు సొమ్ము ఇస్తామని చెబితే.. అట్లాంటి వారిని ఎవరైనా నమ్ముతారా? అలాంటి వారిని నమ్మితే ఏం జరుగుతుంది? సింపుల్.. మోసం చేసి సొమ్ము కొట్టేస్తారు. సరిగ్గా కడప జిల్లా ప్రొద్దుటూరులో ఇదే జరిగింది. రెట్టింపు సొమ్ముకు ఆశపడితే అసలు ఎసరొచ్చింది.

డబ్బు ఇస్తే.. కొద్ది క్షణాల్లోనే రెట్టింపు సొమ్ము ఇస్తాం. అది కూడా ఆన్‌లైన్‌లో చెల్లిస్తాం. ఇలా చెప్పి అమాయకులకు వల వేస్తారు నేరగాళ్లు. తమ బుట్టలో పడ్డారా.. అంతే సంగతులు వారిని క్షణాల్లో బురిడీ కొట్టించి ఉన్న సొమ్ము కొట్టేసి ఉడాయిస్తారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ఇలాగే జరిగింది. అలా రెట్టింపు డబ్బు ఇస్తామని నమ్మబలికి 33 లక్షల రూపాయల సొమ్ము కాజేసిన అంతర్రాష్ట్ర ముఠాను ప్రొద్దుటూరు పోలీసులు అరెస్ట్ చేశారు.

ప్రొద్దుటూరుకు చెందిన గంగా ప్రసాద్ తన స్నేహితుడి ద్వారా పరిచయమైన పులివెందులకు చెందిన గంగులయ్య మరో నలుగురు కలిసి అంతర్రాష్ట్ర ముఠాను కలిశారు. రూ. 33 లక్షలు నగదు ఇస్తే 50 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాకు వేస్తామని నమ్మబలికారు ముఠా సభ్యులు. గంగా ప్రసాద్ వద్ద నుంచి 33 లక్ష రూపాయలు నగదు తీసుకొని డబ్బు ఒక బ్యాగులో పెట్టి ఆ బ్యాగును ఒక డబుల్ డోర్ బ్రీఫ్ కేస్‌లో పెట్టారు. బ్యాంకు ఖాతాకు డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయడానికి కుదరలేదని తిరిగి నీ డబ్బు తీసుకొమని చెప్పి అప్పటికే బ్రీఫ్ కేస్‌లో ఉంచిన చిత్తుకాగితాలు ఉన్న బ్యాగు ఇచ్చారు. తనను మోసం చేస్తున్నారని గమనించిన గంగా ప్రసాద్ తన డబ్బు తిరిగి ఇచ్చేయాలని అడగడంతో కత్తితో బెదిరించి డబ్బుతో ముఠా సభ్యులు ఉడాయించారు.

గత సంవత్సరం జనవరిలో జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముఠా సభ్యులను ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 8 లక్షల 50 వేలు నగదు, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఒక్క రోజులోనే.. లేదా కొన్ని గంటల్లోనే డబ్బు రెట్టింపు అవుతుందంటే ఎవరూ నమ్మవద్దని.. డబ్బు మీద అత్యాశను చూసే నేరగాళ్లు మోసం చేస్తారనే విషయం గుర్తుంచుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

## నా కుమార్తెను వ్యభిచార కూపంలోకి దించారు కాపాడండి.. హోంమంత్రికి మహిళ విజ్ఞప్తి



ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నా కుమార్తెను కాపాడండి అంటూ ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనితకు మొరపెట్టుకున్నారు ఓ మహిళ.. రెండేళ్లుగా .. తమ కుమార్తె ను వ్యభిచార కూపం లోకి దించారని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో బోరున విలపించారు. తమ కూతుర్ని కాపాడాలని హోం మంత్రి అనితను కలిశారు.. ఏపీ సచివాలయం లో హోమ్ మంత్రి అనిత ను కలసి వేడుకున్నారు తిరుపతి కి చెందిన మహిళ... స్థానిక ప్రజా ప్రతినిధులు. పోలీస్ అధికారులు. ఉన్నతాధికారులను కలిసి వేడుకన్నా.. ఎలాంటి స్పందన లేదన్నారు ఆ మహిళ.. రేపు తనను కలవాలన్నారు హోం మంత్రి అనిత.. దర్యాప్తు చేయిస్తా మని హామీ ఇచ్చారు. ఇప్పటికె హోం మంత్రిని మూడు సార్లు కలిసా న్యాయం జరగలేదని బోరున విలపించారు ఆ మహిళ.. అయితే, తనను కలవాలని హోంమంత్రి అనిత.. సదరు మహిళకు చెప్పడంతో.. ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

## మాకు జనసేన సపోర్ట్ అవసరంలేదు: బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు



ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ లో మున్సిపల్ ఎన్నికలు పోలింగ్ జరుగుతోంది. జనసేన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఎన్నికల ప్రచారంలో బీజేపీ కి జనసేన మద్దతిస్తుందనే ప్రచారం జరిగింది. అయితే అలా జరగలేదు. బీజేపీ అభ్యర్థులు ఒంటరిగానే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో ఎవరి సపోర్ట్ మాకు అవసరం లేదు. ఏపీలో కూటమిలో బీజేపీ, జనసేన ఉంది. రాష్ట్రంలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేశాం. కోరుట్ల ప్రజల సపోర్ట్ ఉంది. అవుట్ రేట్‌తో ఫుల్ మెజార్టీతో బీజేపీ మున్సిపల్ పీఠం గెలుస్తాం" అని ఎంపీ అర్వింద్ ప్రశ్నించారు.

## ప్రతిపక్షం లేదని లైట్ తీసుకోవద్దు.. మంత్రులకు సీఎం కీలక ఆదేశాలు



ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. తొలిరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సమావేశాలకు హాజరైనా.. రేపటి నుంచి వైఎస్ జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు అవుతారా? లేదా? అనే దానిపై క్లారిటీ లేదు.. అయితే, కేబినెట్ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులతో వివిధ అంశాలపై చర్చించారు.. ఈ సందర్భంగా మంత్రులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అసెంబ్లీకి ప్రతి మంత్రీ సబ్జెక్ట్ ప్రకారం ప్రిపేర్ అయ్యి రావాలి. ప్రతిపక్షం లేకపోయినా "ఏదో ఒకటి సభలో చెప్పుదాం" అనే తార్కిక ధోరణి వద్దు. అసెంబ్లీ ముగిసిన తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు మంత్రుల పేషీలో ఉండి ఎలా ల సమస్యలను పరిష్కరించాలని అని స్పష్టం చేశారు..

సభలో మంత్రులు చెప్పే సమాధానాలు సంక్షిప్తం, అర్థమయ్యే రీతిలో ఉండాలని అని సూచించారు సీఎం చంద్రబాబు.. ఇక, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు పేర్లను స్వర్ణ సచివాలయాలుగా మార్చడం. అసైన్ చేసిన భూములను సౌరశక్తి కింద కౌలు ఇవ్వడానికి అనుమతి.. ఒక్కో ఎకరాకు ఏడాదికి 30,000 రూపాయలు, రెండు సంవత్సరాల తరువాత 5 శాతం పెంపు అంశాలపై సూచనలు చేశారు.. మరోవైపు.. శ్రీశైలంలో క్యూ లైన్‌లో భక్తులు ఇబ్బంది పడకుండా ముందస్తు అనౌన్స్‌మెంట్ చేయాలని సూచించారు.. ఇక, ఏపీకి రావాల్సిన 12,000 కోట్లు కేంద్రం విడుదలకు అంగీకరించింది.. మూడు ఏళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు.. కేంద్రం బడ్జెట్‌లో ప్రకటించిన హెల్త్ సిటీ, ఎడ్యుకేషన్ సిటీ అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.. కేంద్రం అంగీకరించిందని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## గ్రూప్-1 అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు




ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గ్రూప్-1 అక్రమాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.. ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పరీక్షల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అడిషనల్ డీజీ స్థాయి అధికారిని అధిపతిగా నియమించి సిట్‌ను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తు నిష్పాక్షికంగా సాగేందుకు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సేవలను వినియోగించాలని కూడా ఆదేశించింది.

ఎంపికైన అభ్యర్థుల జవాబు పత్రాలు భద్రంగా ఉన్నాయా లేదా, వాటిలో ఎలాంటి మార్పులు (ట్యాంపరింగ్) జరిగాయా అన్న అంశాలను ఫోరెన్సిక్ నిపుణులతో సమగ్రంగా పరిశీలించాలని కోర్టు పేర్కొంది. అలాగే విజయవాడలో జరిగిన మూల్యాంకన సమయంలో ఉపయోగించిన బార్కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లలోని వివరాలు పరస్పరం సరిపోలుతున్నాయా లేదా అన్న విషయాన్ని కూడా తనిఖీ చేయాలని ఆదేశించింది. దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న ఎంపికైన అభ్యర్థులను అప్రాధాన్య పోస్టులకు బదిలీ చేయాలని ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సిట్ తన దర్యాప్తు నివేదికను మార్చి 16లోగా సమర్పించాలని కోర్టు స్పష్టం చేసింది. అనుబంధ పిటిషన్లను పరిష్కరించిన హైకోర్టు, ప్రధాన వ్యాజ్యాలపై విచారణను మార్చి 16కి వాయిదా వేసింది.

## అరటి పండ్ల విషయంలో విద్యార్థుల ఘర్షణ



ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ రైట్ బ్యాంకులోని ఏపీఆర్జేసీ కాలేజీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఇరువర్గాల దాడిలో ఐదుగురు జూనియర్ విద్యార్థులకు గాయాలు అయ్యాయి. విద్యార్థి వెంకటేశ్వర్లు నాయక్ కంటికి తీవ్ర గాయం గుంటూరు శంకర కంటి ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. విద్యార్థుల గొడవను ఆపేందుకు వెళ్లిన అధ్యాపకుడికీ గాయాలైనట్లు తెలుస్తోంది. విద్యార్థుల దాడులతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. భోజన సమయంలో ఓ విద్యార్థికి రెండు అరటి పండ్లు ఇవ్వడంతో వివాదం చోటు చేసుకుందని ప్రిన్సిపాల్ సరోజిని తెలిపారు. ఘర్షణకి దిగిన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చామని ఆమె పేర్కొన్నారు.

## సభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే రాజీనామా చెయ్.. జగన్‌పై రెచ్చిపోయిన షర్మిల



ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ వేదికగా గవర్నర్ చేసిన ప్రసంగంపై ఆమె స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. "గవర్నర్ బడ్జెట్ ప్రసంగం అంతా డొల్ల. రాష్ట్ర అభివృద్ధిపై దశ - దిశ లేదు. అంతా అవాస్తవాలు.. కల్పితాలు. ఎన్నికల మేనిఫెస్టోకు మెరుగులద్ది చదివినట్లుంది. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం. పాలన తీరుపై గవర్నర్‌తో చెప్పించినవి పచ్చి అబద్ధాలు. పునర్:నిర్మాణం పేరుతో ఇంకా పబ్బం గడపడం తప్పా ప్రసంగంలో కొత్తదనం లేదు. కూటమి ప్రభుత్వానికి విజన్ లేదు.. విజ్ఞం లేదు. సుపరిపాలన లేదు.. సమతూకం అంతకన్నా లేదు.

రైతులకు టోకరా...కూటమి సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాఫ్. 33 వేల కోట్లతో సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామనేది బూటకం. నిరుద్యోగులకు నెలకు 3 వేలు ఇస్తామని చెప్పిన నిరుద్యోగ భృతి హామీ పత్తాకు లేదు. అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులకు టోకరా పెట్టారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు మోసం చేశారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీ చేశారు. గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రాదు. కోటి మంది మహిళలకు నెలకు 15 వందలు ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదు.. కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తున్నామని చెప్పడం పూర్తిగా హాస్యాస్పదం.

జీవనాడిలో జీవం తీశారు...పీ4 తో పేదరికం అరికట్టడం అనేది పచ్చి మోసం. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అంతా అభూత కల్పన. యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని చంపారు. 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యం అందని ద్రాక్ష చేశారు. పోలవరం ఎత్తు 41.15 తగ్గించి జీవనాడిలో జీవం తీశారు. పెండింగ్ ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికి సైతం పట్టింపు లేదు కానీ.. రాష్టానికి గుదిబండలా మారే పోలవరం - నల్లమలసాగర్‌పై అమిత ప్రేమ చూపిస్తున్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ చేస్తున్నవి డ్రామాలు తప్పిస్తే.. చేతలు మాత్రం ఆమడ దూరం. స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్, డ్రోన్ సిటీల పేరుతో, ఇతర హబ్ ల పేరుతో మళ్లీ అరచేతిలో వైకుంఠం తప్పా ఆచరణ నేటివరకు శూన్యం.

ఉద్ధరించామని చెప్పడం సిగ్గుచేటు....ట్రూ అప్ పేరుతో 15 వేల కోట్ల భారం మోపి, ట్రూ డౌన్‌తో 4 వేల కోట్లు తగ్గించి ఉద్ధరించామని చెప్పడం సిగ్గుచేటు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవస్థ అభివృద్ధికి ఊతం ఇచ్చిన MGNREGAను కాదని VB G- RAM G పథకం గొప్పగా ఉందనడం కూటమి ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శనం. రాష్ట్రంలో సగటున 52 రోజుల పనికి దిక్కులేదు కానీ 125 రోజులతో ఉపాధికి ఊతం ఇస్తామనడం ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్. టమాటో, ఉల్లి రైతులు కిలో రూపాయికి అమ్ముకున్నా పట్టింపు లేనోళ్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా రైతులను ఆదుకున్నాం అని చెప్పడం అత్యంత దారుణం. ఎరువులు ఇవ్వని చేతకానితనాన్ని కప్పి పుచ్చేందుకు భూసారాన్ని పెంచే చర్యలని గొప్పలు చెప్పడం కూటమి పాలన వైఫల్యానికి అద్దం పడుతుంది.

దమ్ము లేకపోతే రాజీనామా చెయ్ జగన్

కూటమి పాలన వైఫల్యాలను ఎత్తి చూపాల్సిన అవకాశం వైసీపీ కున్నా.. ఈసారి సైతం ప్రతిపక్షం ఇస్తేనే సభ ముందుకు అని చెప్పడం అత్యంత సిగ్గుచేటు. ఒక్కరోజు మురిపానికి కాదు కదా ప్రజలు ఓట్లేసి గెలిపించింది? మైకు ఇస్తేనే అంటూ మారం చేయడానికి కాదు కదా అసెంబ్లీకి పంపింది? జగన్ సొంత అజెండాను పక్కకు పెట్టి, ప్రజల అజెండాతో అసెంబ్లీకి వెళ్లాలి. కూటమి హామీలపై, నిర్లక్ష్యాలపై సభావేదికగా అధికార పక్షాన్ని నిలదీయాలి. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే రాజీనామాలు జగన్ చేయాలి. ఆయన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

## దువ్వాడపై జగన్ ఫైర్.. నటుడిని మించిపోయావంటూ క్లాస్



ఏపీ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జగన్‌ను దువ్వాడ కలిశారు. ఈ సందర్భంగా దువ్వాడకు జగన్ క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత తొలిసారి జగన్‌తో దువ్వాడ భేటీ అయ్యారు. దీంతో అసలు ఏం చేస్తున్నావో అర్థం అవుతుందా అని దువ్వాడను జగన్ ప్రశ్నించారు. తమలా సినీ నటులు కూడా ఉండరని దువ్వాడను హెచ్చరించారు.

ఈ సందర్భంగా తాను పూర్తిగా మారిపోయినట్లు జగన్‌కు దువ్వాడ తెలిపారు. మండలిలో తాను ఎలా వ్యవహరించాలని అడిగిన దువ్వాడకు.. పరిస్థితిని బట్టి మాట్లాడాలని జగన్ సూచించారు. ఈ నేపథ్యంలో దువ్వాడ మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయమని ఎమ్మెల్సీ దువ్వాడ పేర్కొన్నారు. వైసీపీ టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంపై సామాన్య భక్తుడిగానే తన వాదనలు వినిపిస్తానని దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు.

# ఖమ్మం త్రివేణి లో ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ



ఖమ్మం, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, ఖమ్మం నగర కేంద్రంలో త్రివేణి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిమ్స్ హాస్పిటల్, వైద్యురాలు యార్లగడ్డ రజిత మరియు త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పేపర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ముఖ్య అతిథి రజిత మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, విద్యార్థులకు పరీక్షల పైన ఉన్న భయాన్ని పోగొట్టడం కోసం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అని, తెలియజేసారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు ఈ అధునాతన కాలంలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా తమ తెలివితేటలు పెంచుకోవాలని, విజ్ఞానవంతులుగా మేధావులుగా తయారవ్వాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పోరాడటమే కాకుండా విద్యార్థులను మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధులుగా చేయడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ పట్టణ మరియు మండల స్థాయి లలో నిర్వహించడం జరుగుతోంది.. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ పిల్లలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , ఎగ్జామ్స్ పట్ల వారికున్న భయాన్ని పోగొట్టుకోవడానికి, అలాగే వారి యొక్క సృజనాత్మకతను పరీక్షించుకోవడానికి ఇట్లాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థిని విద్యార్థులు అంతా ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవాలని, అలాగే గత 40 సంవత్సరాలుగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మరియు జిల్లా కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత, జిల్లా సహాయ కార్యదర్శి సాత్విక, జిల్లా కమిటీ సభ్యురాలు సింధు, అలాగే జిల్లా కమిటీ సభ్యులు శ్రీనాథ్, లోకేష్ , రమణ, లోహిత్ కుమార్, సాయి గోపి, హారిక, అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయంఎస్ పాఠశాలలో ఈడు పేస్ట్- ఫెస్టివల్ ఆఫ్ నాలెడ్జ్ కరెస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్




కుత్బుల్లాపూర్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గాజులరామారం పరిధిలోని పీపీ నగర్ లో ఉన్న ఎయంఎస్ పాఠశాలలో నిర్వహించిన “ఈడు ఫెస్ట్ -- ఫెస్టివల్ ఆఫ్ నాలెడ్జ్” కార్యక్రమం సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సయెద్ ఇమ్రాన్ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఇటువంటి జ్ఞానవర్ధక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించి అభినందించారు ఈ కార్యక్రమం లో రషీద్,సిద్దనోల సంజీవరెడ్డి, ఎండీ లాయక్, కొలన్ జీవన్ రెడ్డీ, వారుగాని వాసు, అజయ్ శ్రీనివాస్ రావు, పాఠశాల యాజమాన్యం స్కూల్

## 19 డివిజన్ లో డ్రైనేజీ సమస్యను దగ్గరుండి పరిష్కారం చేయించిన, కార్పొరేటర్ చామకూరి



ఖమ్మం, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): బుధవారం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి, డివిజన్ లో సైడ్ డ్రైనేజీ ఎత్తులో ఉండి, ఇల్లు డౌన్ లో ఉండటం వలన, డ్రైనేజీ పొంగినప్పుడల్లా మురికి నీరు ఇంటిలోకి వస్తుందని, మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో సైడ్ డ్రైనేజీని శుభ్రం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, ఉపేందర్, మోసి, గణేష్, గోపాల్, లక్కీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ దుర్గ మందిరంలో హోమం

### త్రిరాత్రి దీక్ష పూర్వక శ్రీశ్రీశ్రీ శక్తి పంచయతన సహిత.. సుబ్రహ్మణ్య యాగమహోత్సవం.






ఖమ్మం, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం త్రీ టౌన్ మంచికంటినగర్ బొక్కలగడ్డ కాలనీలో త్రిరాత్రి దీక్ష పూర్వక శ్రీశ్రీశ్రీ శక్తి పంచయతన సహిత, సుబ్రహ్మణ్య యాగ మహోత్సవం కార్యక్రమాలు, బుధవారం జరిగాయి. శ్రీ శివ దుర్గ మందిరంలో ధ్వజస్తంభం ప్రతిష్టించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా, ది. 9-2-2025 సోమవారం నుంచి 12 2 .2026 గురువారం వరకు అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ శక్తి పంచయతన సహిత సుబ్రహ్మణ్యం యాగ మహోత్సవములు జరుగుచున్నవి. వాటిలో భాగంగా బుధవారం ఉదయం 8గంటలకు విఘ్నేశ్వర పూజ పుణ్యావాచనము, పంచగవ్య ప్రాసన గోపూజ, చండి పారాయణ రాజశ్యామల జపం, సుదర్శ జపములు సుదర్శన హోమశీ సహిత నారాయణ హోమం జరిగింది. ఉదయం 9 గంటలకు వంద లాది మహిళ భక్తురాలతో ఊరేగింపుగా అమ్మవారికి సారే. ఒడిబియ్యం. మొక్కులు సమర్పించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు చండీ హోమం. రాజశ్యాములు హోమం. 6గంటలకు సుహాసినిలచే (మహిళలు చే) సామూహిక లక్ష కుంకుమార్చన జరుగుతుంది. 12/2026 గురువారం శివ దుర్గ అమ్మవారికి మహా కుంభాభిషేకం. మరియు అమ్మవారి అలంకార దర్శనం. మహా పూర్ణహుతి. ఫల ప్రాప్తి ఈ కార్యక్రమంలో పాల్గొనడం వలన సంతాన, వివాహ, రుణ, భూమి, ఆర్థిక సమస్యలు తొలుగుతాయని, ఉదయం 11 గంటల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమం మొత్తం భాగవతి గణపతి శాస్త్రి పర్యవేక్షణలో జరుగుతున్నవి అని, శ్రీ దుర్గా మందిరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరంగం కిషోర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏ.ఐ.వై.ఎఫ్ సంపూర్ణ మద్దతు

### (ఏఐవైఎఫ్ )అఖిలభారత యువజన సమాఖ్య జాతీయ సమితి సభ్యులు నానబాల రామకృష్ణ



ఖమ్మం, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): స్థానిక ఖమ్మం కేంద్ర ప్రభుత్వ కార్మికవర్గ వ్యతిరేక, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా సమితి సంఘీభావం మరియు సంపూర్ణ మద్దతు ప్రకటించింది

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఎండి గౌస్ పాషా, నానబాల రామకృష్ణ లు సంయుక్తంగా మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ ఆస్తులు మరియు అవసరమైన ప్రజా సేవల సంస్థలను ప్రైవేటీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సమ్మెనిర్వహిస్తున్నారన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఫలితంగా ఉద్యోగాలు కోల్పోవడం, కార్మిక హక్కులను హరించివేయడం మరియు సామాజిక భద్రత నిరాకరణ, యువత మరియు శ్రామిక ప్రజలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను పలుచన చేసిన, కార్మిక సంఘాలను బలహీనపరిచి, వ్యాపారం చేయడం సులభతరం పేరుతో సంస్థాగతమైన దోపిడీకి కారణమైన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు.

ఈ లేబర్ కోడ్‌లు ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు మరియు సురక్షితమైన పని పరిస్థితులను హరిస్తాయని, ముఖ్యంగా యువకులు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు నష్టదాయకమన్నారు. యువతలో నిరుద్యోగం ఆందోళనకర స్థాయికి చేరిన తరుణంలో, తగిన ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం నిరాకరించడం మొత్తం తరాన్ని అభద్రత మరియు నిరాశలోకి నెట్టివేస్తోందన్నారు. ఏఐవైఎఫ్ యువతకు పెద్ద ఎత్తున ఉపాధిని కల్పించడానికి, ప్రభుత్వ రంగ నియామకాలను విస్తరించడానికి మరియు హామీతో కూడిన ఉద్యోగాలతో విద్య మరియు నైపుణ్యాభివృద్ధిని బలోపేతం చేయడానికి తక్షణ విధానపరమైన నిర్ణయాల అమలుకు పోరాటాల ద్వారా సాధ్యమని గుర్తు చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం(బి.ఎన్.ఈ.జి.ఏ) అమలు చేయాలని, ఏ.ఐ.వై.ఎఫ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈ నెల12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఏఐవైఎఫ్ నాయకత్వం చురుగ్గా పాల్గొని, మద్దతు ప్రకటిస్తూ, కార్మికవర్గంతో భుజం భుజం కలిపి ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల నిర్వీర్యం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా తమ ఐక్య గళాన్ని వినిపిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర బాబు,ఏఐవైఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోజ్ శ్రావణ్ కుమార్ ,మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, మనకి కోటేశ్వరావు , సతీష్ రెడ్డి, ఉపేందర్ , చింతల రమేష్ మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

### ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రత

### ఎన్నికల నియమావళి ఇంకా అమలులో ఉంది ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి.




సూర్యాపేట, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సూర్యాపేట జిల్లా పరిధిలో నిర్వహించిన సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికలు, పూర్తిగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగాయి, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపినారు. ఎస్పి స్వయంగా మున్సిపాలిటీ కేంద్రాల్లో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించడంతో పాటు, అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించారు. ఎన్నికల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ, సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ, ముందస్తు ప్రణాళికతో భద్రత కల్పించింది అని ఎస్పి తెలిపినారు. జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. ముందస్తు ప్రణాళిక, నిఘా వ్యవస్థ, నిరంతర పర్యవేక్షణ, ఫ్లాగ్ మార్చ్‌లు, సున్నిత ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలతో, ఎన్నికలు శాంతియుతంగా సాగాయి. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, మొబైల్ పట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు ద్వారా ఎలాంటి, అవాంతరాలకు తావులేకుండా, చర్యలు తీసుకోవడం జరిగినది.ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియలేదు, ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కార్యక్రమం ఇంకా కొనసాగాల్సి ఉంది. అందువల్ల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనే ఉంటుంది, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర



ఇనుగుర్తి, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండలంలోని చిన్ననాగారం గ్రామంలో మహిమాన్విత శ్రీ ముత్యాలమ్మతల్లి బోనాల జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ బోనాల జాతరలో గ్రామస్తులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ఉదయం నుంచి అమ్మవార్లకు చీర, సారా పూజ ద్రవ్యాలతో తరలివచ్చి తమ కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా అమ్మవారిని పూజించారు. అనంతరం అమ్మవారికి కోళ్లు, యాటపోతులు సమర్పించారు. మధ్యాహ్నం గ్రామంలోని ఎడ్ల బండ్లు, వాహనాలతో గుడిచుట్టు ప్రదక్షణ నిర్వహించి,సాయంత్రం గ్రామంలోని మహిళలు తమపర వేదం లేకుండా అందరూ బోనాలతో గుడిచుట్టు ప్రదక్షణలు నిర్వహించి బోనం అమ్మవారికి సమర్పిస్తారు. ఈ జాతరలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువనాయకుడి పుట్టినరోజు వేళ ప్రజా నాయకుడి చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



కుత్బుల్లాపూర్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సూరారం 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కోల శ్రీకాంత్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని సూరారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం వారి స్వగృహం నందు నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు హాజరై కోలా శ్రీకాంత్ ముదిరాజ్ తో కేక్ ని కట్ చేయించిన ఎమ్మెల్యే, రానున్న రోజుల్లో ప్రజాసేవలో మరింత ముందుకు అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కోల రవీందర్ ముదిరాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, మక్సూద్ అలీ, ఎర్వ సాయికిరణ్ (బంటి), స్కూల్ టీచర్లు, స్కూల్ పిల్లలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు.. ఏమేం ఉన్నాయంటే..?



హెల్త్ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం.

మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

# కొబ్బరిపాలను తాగుతున్నారా..? అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!



హెల్త్ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కొబ్బరిపాలను కూడా మనం ఆహారంగా తీసుకుంటాం. కొబ్బరిని తురిమి దాని నుండి ఈ పాలను తయారు చేస్తారు. కొబ్బరి పాలల్లో చైన్ ట్రై గ్లిజరాయిడ్స్, లారిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల శరీర జీవక్రియ మెరుగుపడడంతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. కొన్ని అధ్యయనాలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని చెబుతున్నాయి. అయితే అధికంగా వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరిపాలను వినియోగించే విధానం, శారీరక శ్రమ, జీవక్రియలపై వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. అసలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిల్లో ఎటువంటి మార్పులు వస్తాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అలాగే కొబ్బరిపాలను ఏ విధంగా తీసుకోవాలి.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

కొలెస్ట్రాల్ స్థాయిలకు..

కొబ్బరిపాలల్లో ఉండే లిపో ప్రోటీన్ మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయపడుతుంది. ఈ పాలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. కొబ్బరిపాలను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ 18 శాతం పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే కొన్ని పరిశోధనలు కొబ్బరి పాలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని సూచిస్తున్నాయి. కొబ్బరి పాలల్లో ఉండే చైన్ ట్రైగ్లిజరాయిడ్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పాలు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచినప్పటికీ వీటిని అధికంగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిలో క్యాలరీలు అధికంగా ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుందని, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. కనుక వీటిని తక్కువ మోతాదులో తీసుకోవడమే మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

మోతాదులోనే తీసుకోవాలి..

ఇక కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల ఫ్రీరాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీర జీవక్రియ మెరుగుపడుతుంది. శరీర బరువు అదుపులో ఉంటుంది. జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కొబ్బరిపాలు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాకు కూడా మద్దతును ఇస్తాయి.

ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొబ్బరిపాలను మితంగానే తీసుకోవాలి. వీటిలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి కనుక రోజూ కొన్ని టేబుల్ స్పూన్ల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే తాజా కొబ్బరిపాలను ఎంచుకునే ప్రయత్నం చేయాలి. ప్యాక్ చేసిన, చక్కెర కలిపిన కొబ్బరి పాలను తీసుకోకూడదు. కూరగాయలు, తృణ ధాన్యాలు, పండ్లు, చిక్కుళ్లు, లీన్ ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలతో కొబ్బరిపాలను తీసుకునే ప్రయత్నం చేయాలి. సూప్స్, కూరలు, స్మూతీ వంటి వాటిలో పాలకు బదులుగా మనం కొబ్బరిపాలను కూడా మనం ఉపయోగించుకోవచ్చు. కొబ్బరిపాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని అయితే వీటిని తగిన మోతాదులో తీసుకోవడం అవసరమని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు ఉన్న వారు వీటిని అధికంగా తీసుకోకూడదని కూడా వారు చెబుతున్నారు.

## భారత్ తో మ్యాచ్ ఆడకపోతే, పిసిబి రోడ్డున పడేది.. భజ్జీ సంచలనం!



స్పోర్ట్స్ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ ఎట్టకేలకు జరగనుంది. ఇండియాతో మ్యాచ్ బహిష్కరిస్తున్నట్లు ముందు పాకిస్తాన్ నాటకాలు ఆడిన సంగతి తెలిసిందే. కానీ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వార్నింగ్ గట్టిగా ఇవ్వడంతో, పాకిస్తాన్ దిగి వచ్చింది. ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు సంసిద్ధమయింది. దీంతో ఎప్పటిలాగే ఫిబ్రవరి 15వ తేదీన భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ తరుణంలోనే పాకిస్తాన్ యూ-టర్న్ పై విమర్శలు వస్తున్నాయి.

పాకిస్తాన్ యూటర్న్ పై హర్భజన్ సీరియస్

భారత జట్టుతో జరిగే మ్యాచ్ విషయంలో యూటర్న్ తీసుకున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ను హర్భజన్ సింగ్ ఉతికి ఆరేశారు. రోజుకో కొత్త వేషం వేసుకుంటూ పాకిస్తాన్ ఓవరాక్షన్ చేసిందని నిప్పులు చెరిగారు హర్భజన్. ఇండియాతో మ్యాచ్ బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్న పాకిస్తాన్.. మళ్లీ ఇప్పుడు ఎందుకు ఒప్పుకున్నట్లు ? అంటూ ప్రశ్నించారు. గంటకు ఒక మాట.. ఎందుకు మాట్లాడుతున్నారని నిలదీశారు. భారత్ తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్తాన్ మనుగడ సాధించలేదు.. ఈ విషయం వాళ్లకు కూడా తెలుసన్నారు. కానీ బంగ్లాదేశ్ కోసం త్యాగాలు చేసినట్లు బిల్డప్ ఇచ్చారని నిప్పులు చెరిగారు హర్భజన్ సింగ్.

ప్రతి విషయంలో భారత్ పైన పాకిస్తాన్ ఆధారపడి బతకాల్సిందే.. కానీ ఇండియా ఎప్పుడు కూడా పాకిస్తాన్ పైన ఆధారపడకూడదు.. ఆధారపడదు కూడా అంటూ వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఇలా యూటర్న్ తీసుకుంటుందని తనకు ముందే తెలుసు అని చురకలు అంటించారు. ఒకవేళ భారత జట్టుతో పాకిస్తాన్ ఆడకూడదని నిర్ణయం తీసుకుంటే పరిస్థితి వేరే లాగా ఉంటుందని హెచ్చరించారు. ఐసీసీ విధించే జరిమానాలకు... పాకిస్తాన్ క్రికెట్ బోర్డు రోడ్డున పడే ప్రమాదం కూడా ఉందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు హర్భజన్ సింగ్. ఇక ఫిబ్రవరి 15వ తేదీన ఇండియాతో మ్యాచ్ ఆడినప్పటికీ... పాకిస్తాన్ కు మాత్రం దెబ్బ గట్టిగానే పడుతుందని తెలిపారు హర్భజన్. ఇండియా ఉన్న ఫామ్ నేపథ్యంలో చిత్తుచిత్తుగా ఓడిపోతుందని పాకిస్తాన్ ఇజ్జత్ తీశారు.

## ఆస్పత్రిలో అభిషేక్ శర్మ.. నమీబియాతో మ్యాచ్‌లో ఆడేది డౌటే !



స్పోర్ట్స్ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ముంబై : ఇండియన్ ఓపెనింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఆస్పత్రి పాలయ్యారు. కడుపు ఇన్‌ఫెక్షన్ వల్ల అతన్ని ఆస్పత్రిలో చేర్పించారు. దీంతో అతను టీ20 వరల్డ్‌కప్‌లో నమీబియాతో జరిగే మ్యాచ్‌లో ఆడేది అనుమానంగా ఉన్నది. గ్రూప్ స్టేజ్‌లో గురువారం నమీబియాతో మ్యాచ్ జరగాల్సి ఉన్నది. అయితే అమెరికాతో మ్యాచ్ జరగడానికి ముందు కూడా అతని ఆరోగ్యం సరిగా లేదని తెలిసింది. మ్యాచ్ ఆడిన తర్వాత అభిషేక్ ఆరోగ్యం క్షీణించినట్లు తెలిసింది. అధిక ఉష్ణోగ్రతలతో అతను బాధపడ్డాడు. అమెరికాతో మ్యాచ్ ముందు అతనికి రిలీఫ్ మెడిసిన్ ఇచ్చారు.

తాజాగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు అతను హాజరుకాలేదు. అభిషేక్‌కు ఇంకా కొన్ని ఉదర సమస్యలు ఉన్నాయని, మరో రెండు రోజుల్లో అతను అందుబాటులోకి వస్తాడని ఆశిస్తున్నట్లు అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డొస్కేట్ తెలిపారు. అమెరికాతో మ్యాచ్‌లో అభిషేక్ డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత అతను ఫీల్డింగ్ చేసేందుకు క్రీజ్‌కు రాలేదు. ఆ మ్యాచ్‌లో సంజూ శాంసన్ ఫీల్డింగ్ చేశాడు.

ప్రస్తుతం ఢిల్లీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అభిషేక్ ఎప్పుడు డిశ్చార్జ్ అయ్యేది తెలియదని, అతను నమీబియాతో మ్యాచ్‌లో ఆడేది అనుమానంగా ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

## శ్రీలంక జట్టుకు బిగ్ షాక్... కీలక ప్లేయర్ దూరం



స్పోర్ట్స్ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 ప్రపంచ కప్ 2026 కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీలంక జట్టుకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టుకు సంబంధించిన స్టార్ ఆటగాడు దూరమవుతున్నాడు. గాయం కారణంగా శ్రీలంక స్టార్ ప్లేయర్ వనిందు హసరంగ టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నుంచి మొత్తానికి దూరమయ్యాడు. అతని ఎడమ కాలి కండరాలలో చీలిక ఏర్పడినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు ఎమ్మారై స్కానింగ్ చేయగా ఈ విషయం బయటపడిందట. ఈ న్యూస్ తెలియడంతో వెంటనే టీ20 ప్రపంచ కప్ 2026 నుంచి వనిందు హసరంగను తప్పిస్తూ శ్రీలంక క్రికెట్ బోర్డు షాకింగ్ నిర్ణయం తీసుకుంది.

వనిందు హసరంగ ఔట్.. అతని స్థానంలో ఎవరంటే

శ్రీలంక స్టార్ ఆటగాడు వనిందు హసరంగ గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో అతని స్థానంలో మరో ఆటగాడికి అవకాశం ఇచ్చారు. అసరంగా స్థానంలో లెగ్ స్పిన్ ఆల్ రౌండర్ దుషన్ హేమంతకు శ్రీలంక జట్టులకు చోటు కల్పించారు. శ్రీలంక క్రికెట్ బోర్డు నుంచి ఆదేశాలు రాగానే హుటా హుటిన బయలుదేరాడు దుషన్ హేమంత. ఇది ఇలా ఉండగా టీ20 వరల్డ్ కప్ ఫిబ్రవరి 7వ తేదీన ప్రారంభమైన సంగతి తెలిసిందే. మార్చి 8వ తేదీ వరకు కొనసాగానుంది. అయితే ఈ టోర్నమెంట్ లో ఫిబ్రవరి 8వ తేదీన ఐర్లాండ్ తో శ్రీలంక తలపడింది. ఈ సందర్భంగా అద్భుతంగా రాణించి శ్రీలంక విజయం సాధించింది. కాగా టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ కు ఇండియాతో పాటు శ్రీలంక కూడా ఆతిథ్యం ఇస్తున్నాయి. పాకిస్తాన్ ఆడే ప్రతి మ్యాచ్ శ్రీలంకలో జరగనుంది. ఒకవేళ ఫైనల్ కు పాకిస్తాన్ వెళ్తే, కొలంబోలోనే ఫైనల్ ఉంటుంది. అలా కాకుండా, పాకిస్తాన్ ఫైనల్ కు రాకుంటే పరిస్థితి వేరేలాగా ఉంటుంది. పాక్ ఫైనల్ బరిలో లేకపోతే, ఇండియాలోనే ఫైనల్స్. ఈ మేరకు టీ20 ప్రపంచ కప్ 2026 షెడ్యూల్ ఖరారు అయింది.

## సచిన్ ఇంట పెళ్లి సందడి.. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీకి ఆహ్వానం



స్పోర్ట్స్ న్యూస్, 11 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఇంట పెళ్లి సందడి మొదలైంది. తన కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహ వేడుకకు రావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించారు. ఈ మేరకు సచిన్ తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ప్రధానిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా సచిన్ పంచుకున్నారు. 'ప్రధాని నరేంద్ర మోడీని కలిసి అర్జున్ - సానియా వివాహానికి ఆహ్వానించడం మాకు దక్కిన గౌరవం. నూతన వధూవరులకు మీరు అందించిన ఆశీస్సులు, విలువైన సలహాలకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. ప్రధానితో పాటు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా సచిన్ తన కుటుంబంతో కలిసి కలిసి వివాహానికి ఆహ్వానించారు.

మార్చి 3 నుంచి వేడుకలు..

అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌ల వివాహ వేడుకలు ఈ ఏడాది మార్చి 3న ప్రారంభమై, మార్చి 5న అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య వైభవంగా జరగనున్నాయి. గత ఏడాది ఆగస్టులో వీరిద్దరికీ నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే.

ఎవరీ సానియా చందోక్?

ముంబైలోని అత్యంత ధనిక కుటుంబాలలో ఒకటైన ఘాయ్ కుటుంబానికి చెందిన సానియా చందోక్, ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు. ఆమె ప్రస్తుతం 'మిస్టర్ పాస్ పెట్ స్పా-స్టోర్'సంస్థకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. వీరి కుటుంబానికి హాస్పిటాలిటీ రంగంలో మంచి పట్టు ఉంది. ప్రసిద్ధ 'ఇంటర్ కాంటినెంటల్' హోటల్, 'బ్రూక్లిన్ క్రీమరీ' ఐస్‌క్రీమ్ బ్రాండ్ వీరి యాజమాన్యంలోనే ఉన్నాయి.

## కొన్ని పజిల్స్ వెంటాడుతాయి

### ‘మృత్యుంజయ్’ టీజర్ అప్డేట్ ఇచ్చిన శ్రీవిష్ణు



టాలీవుడ్ వెర్సటైల్ హీరో శ్రీవిష్ణు తనదైన శైలిలో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ బాక్సాఫీస్ వద్ద వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ‘మృత్యుంజయ్’. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ‘సామజవరగమన’ ఫేమ్ రేబా మోనికా జాన్ మరోసారి శ్రీవిష్ణు సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం ఫిబ్రవరి 27న గ్రాండ్‌గా థియేటర్లలోకి రాబోతోంది.

ఈ సమయంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ వేగాన్ని పెంచింది. తాజాగా.. ఈ సినిమా టీజర్ విడుదలకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఫిబ్రవరి 11 సాయంత్రం 5 గంటలకు ‘మృత్యుంజయ్’ టీజర్‌ను విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించి సినిమాపై క్యూరియాసిటీని పెంచారు. ఈ అప్‌డేట్‌తో పాటు శ్రీవిష్ణు షేర్ చేసిన క్యాప్షన్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. “అన్ని పజిల్స్ పరిష్కరించబడటానికి ఉద్దేశించబడలేదు.. కొన్ని వెంటాడటానికి ఉద్దేశించబడ్డాయి” అంటూ ఆయన పెట్టిన పోస్ట్, సినిమాలో ఉండబోయే సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌కు అద్దం పడుతోంది. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లో శ్రీవిష్ణు పాత్ర గత సినిమాల కంటే భిన్నంగా ఉండబోతుందని టీజర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే అర్థమవుతోంది.

## నటి నుంచి డాక్టర్‌గా

టాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్, యంగ్ హీరోయిన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకుంది. వెండితెరపై తన నటనతో, అదిరిపోయే స్టెప్పులతో కుర్రకారును ఉర్రూతలూగిస్తున్న ఈ అమ్మడు.. ఇప్పుడు నిజ జీవితంలో ‘డాక్టర్ శ్రీలీల’గా మారిపోయింది. గత కొంతకాలంగా ఒకవైపు స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు వైద్య విద్యను కొనసాగించిన శ్రీలీల, ఎట్టకేలకు తన ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ పట్టా అందుకుంది. సాధారణంగా చిత్ర పరిశ్రమలో బిజీగా ఉన్న హీరోయిన్లు చదువును మధ్యలోనే వదిలేయడం లేదా గ్యాప్ తీసుకోవడం చూస్తుంటాం. కానీ శ్రీలీల మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించింది. వరుస షూటింగ్‌లతో క్షణం తీరిక లేకపోయినా, సెట్స్‌లోనే పుస్తకాలు పట్టుకుని చదువుకుంటూ తన పట్టుదలతో పట్టా సాధించింది.

“నేను నటిని కావాలని కోరుకున్నాను, కానీ డాక్టర్ అవ్వాలనేది నా కల” అని ఆమె గతంలో ఎన్నో ఇంటర్వ్యూల్లో చెప్పిన విషయం తెలిసిందే. అన్నట్లుగానే, కష్టపడి చదివి నేడు డాక్టర్ పట్టా పొంది తన కలను నెరవేర్చుకుంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు శ్రీలీల గ్రాడ్యుయేషన్ డేకి సంబంధించిన వీడియోలు, ఫోటోలు ట్రెండ్ అవుతున్నాయి. డాక్టర్ కోటు ధరించి, ఎంతో గర్వంగా పట్టా అందుకుంటున్న శ్రీలీలను చూసి అభిమానులు మురిసిపోతున్నారు. రీల్ లైఫ్‌లోనే కాదు.. రియల్ లైఫ్‌లోనూ నువ్వు గ్రేట్ అంటూ నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సాయి పల్లవి వంటి ఇతర హీరోయిన్లు కూడా డాక్టర్లు అన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ జాబితాలో శ్రీలీల కూడా చేరడం విశేషం. ఈ డాక్టరమ్మ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది.





## చరిత్ర తిరగరాసే యోధుడు

### గూస్‌బంప్స్ తెప్పిస్తున్న ‘స్వయంభు’ టీజర్




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా ‘కార్తికేయ 2’ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ఇప్పుడు తన రేంజ్‌ను మరింత పెంచుకునేలా ‘స్వయంభు’ అనే చారిత్రక యుద్ధ గాథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ తాజాగా విడుదలై, సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ టీజర్ చూస్తుంటే ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదు, ఒక విజువల్ వండర్ అని అర్థమవుతోంది. టీజర్ ప్రారంభం నుండే భారీ యుద్ధ సన్నివేశాలతో విజువల్ వండర్‌గా అనిపిస్తోంది. యుద్ధ భూమిలోని సన్నివేశాలు, రక్తపాతం, శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించేలా నిఖిల్ చేసే కత్తి సాము ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.

ముఖ్యంగా “ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా యుద్ధం నిలవదు కృష్ణ” అనే డైలాగ్ ఈ సినిమా కథలోని గాంభీర్యాన్ని, నిఖిల్ పాత్రలోని తీవ్రతను చూపిస్తోంది. యుద్ధం అంటే కేవలం గెలవడం మాత్రమే కాదు, ప్రాణ త్యాగం కూడా అని చెప్పే ప్రయత్నం ఇందులో కనిపిస్తోంది. 3ని.లో విడుదలైన ఈ టీజర్ అంచనాలను పెంచుతోంది. కాగా.. ఈ సినిమాలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంయుక్త ఒక రాకుమారి పాత్రలో కనిపిస్తుండగా, నభా నటేష్ కూడా చాలా కాలం తర్వాత ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతోంది. టీజర్‌లో చూపించిన లొకేషన్లు, కాస్ట్యూమ్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను హాలీవుడ్ స్థాయిలో తీర్చిదిద్దినట్లు అనిపిస్తోంది. రవి బస్రూర్ అందించిన మ్యూజిక్ ప్రతి ఫ్రేమ్‌ను ఎలివేట్ చేసింది. విజువల్ ఎఫెక్ట్స్ నాణ్యత చాలా బాగుండటం వల్ల ప్రేక్షకులు ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతిని కలుగుతోంది.

### మైసూర్ శాండల్ బ్రాండ్ అంబాసిడర్‌గా

## మిల్క్ బ్యూటీ

మిల్క్ బ్యూటీ తమన్నా గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలోకి వచ్చిన అనతికాలంలోనే ఈ ముద్దుగుమ్మ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుని స్టార్ హీరోయిన్ రేంజ్‌కి ఎదిగింది. అలా దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించిన ఈ చిన్నది ప్రజెంట్ అడపాదడపా సినిమాలతో హీరోయిన్‌గా రాణిస్తోంది. మరోపక్క స్పెషల్ సాంగ్స్ చేస్తూ మెరుస్తోంది.

ఇదిలా ఉంటే.. తాజాగా ‘మైసూర్ శాండల్ సోప్’ బ్రాండ్‌కు కొత్త అంబాసిడర్‌గా మిల్క్ బ్యూటీ తమన్నా ఎన్నికైంది. ‘కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్’ బ్రాండ్ అంబాసిడర్‌గా హీరోయిన్ తమన్నా భాటియాను ఆ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో భాగంగా ఆమె రెండేళ్ల పాటు మైసూర్ శాండల్ సోప్, ఇతర ఉత్పత్తులకు అంబాసిడర్‌గా కొనసాగనున్నారు. కాగా ఈ ఒప్పంద కాలంలో ఆమె.. ఇతర ప్రైవేటు కంపెనీలకు చెందిన ఎలాంటి ఉత్పత్తులకు ప్రచారం కల్పించకూడదు. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com